
# నర్తకి

శారదా అశోకవర్ధన్



క్రిందటి సంచిక తరువాయి

మంజరి కళ్లు కూడా వర్షిస్తున్నాయి "బ్రూట్" అంది అప్రయత్నంగా. మంజరి కన్ను సైగల్ని అర్థం చేసుకుని గౌతమి పిల్లలందరినీ అవతలి గదిలోకి తీసుకెళ్లి ఆడిస్తోంది.

హరిణి మళ్లీ చెప్పడం మొదలెట్టింది.

"సంయుక్త పుట్టినప్పుడు అతడు పదకొండో రోజుదాకా .దాని మొహం చూడలేదు. ఎందుకంటే అనిరుద్ధ్‌వల్ల ఒచ్చేదంతా సంయుక్తవల్ల పోతుందట". చీర కొంగుతో కళ్లు తుడుచుకుంది.

"మై గాడ్!" ఆశ్చర్యంతో అంది మంజరి.

"ఇప్పుడు నా గర్భంలో వున్నది కవలలట."

"ఇద్దరూ మగాళ్లు కావాలని రోజుకో వందసార్లు అంటూంటారు."

"స్కాన్ చేశారా?"

"ఆ..."

"మగ పిల్లలేనా?" కుతూహలంగా అడిగింది మంజరి.

"సరిగా తెలీలేదట. బహుశ ఆడపిల్ల లేమోనంది డాక్టరు.

"గోకుల్ ఏమన్నాడు?" భయం చోటు చేసుకుంది మంజరి మొహంలో.

"నా వైపు అసహ్యంగా చూసి నన్ను ఇంటి దగ్గరైనా దింపకుండా ఎటో వెళ్లిపోయాడు. నాకేదో భయంగా వుందే మంజరి" అంటూ పసి పాపలా ఏడ్చింది హరిణి. మంజరికి ఏం చెప్పాలో ఎలా ఓదార్చాలో హరిణిని అర్థం కాలేదు.

"గోకుల్ అసలు మనిషా గొడ్డా? బిడ్డ మీద బిడ్డ మగ బిడ్డను కని బిజినెస్ చేద్దామనుకుంటున్నాడా? కట్టుకున్న భార్య ఏ స్థితిలో వుందో ఆమె మనసు, గురించి గానీ, శరీరం గురించిగానీ ఏ బాధ్యతా లేదుగానీ, డబ్బు మీద మాత్రం మమకారం! అందుకు భార్య టార్గెట్! ఇడియట్! ఆడపిల్లని అసహ్యించుకునే ఛండాలుడ! అసలు ఆడదే లేకపోతే తనెలా పుట్టేవాడట? అటువంటి రాష్ట్రుడితో సంసారం చెయ్యడం, వ్యభిచారం కన్నపాపం. విడాకులిచ్చేసి, హాయిగా నా ట్యమయూరిగా బ్రతకొచ్చు. నీ బిడ్డల్ని నువ్వు పోషించుకోవచ్చు. హరిణీ! ఏమైంది నీలోని ఆత్మస్థయిర్యం? ధైర్యం!" టీ కలపడానికి లేస్తూన్న హరిణిని వారించి తనే కలపడం మొదలెట్టింది మంజరి.

"మంజూ! చిన్నప్పుడు మనం మాట్లాడుకునే మాటలు ఆచరణలో పెట్టడం చాలా కష్టం. నేను విడాకులిస్తే పుట్టింటి. వాళ్లకి అవమానమని తమ్ముళ్లూ మరదళ్లూ అంటున్నారని అమ్మానాన్న నాకు నచ్చజెపుతూ వొచ్చారు. నావల్ల వాళ్లందరికీ మచ్చ ఒస్తుందట. అవి విన్నాక, నా బతుకుని ఇలాగే ఈడ్చ దలుచుకున్నాను. నా భయమల్లా నాకేమయినా అయితే కాన్పులో, గోకుల్ సంయుక్తని సరిగ్గా చూసుకోడు".

"ఛ! అవేం మాటలు. నీకేమీ కాదు:లే! పిచ్చి పిచ్చి ఆలోచనలతో దిగులు పెట్టుకోకు" టీకప్పుని హరిణికందిస్తూ అంది మంజరి.

● ఇద్దరు స్నేహితుల్లోనూ మది నిండా గోకుల్‌ని గురించిన భయం. హరిణి భవిష్యత్తును గురించి బాధ, సంయుక్తని గురించిన దిగులు. రకరకాల ఆలోచనలతో టీ తాగడం పూర్తి చేశారు.

"గోకుల్ ఒస్తాడేమో అతణ్ణి కూడా చూసి, కాస్త హితబోధచేసి వెళదామనుకున్నాను. కానీ అతడి జాడలేదు" అంది మంజరి గడియారం చూసుకుని ఎనిమిది దాటిందని లేస్తూ.

ఇద్దరు మిత్రులూ విడలేక విడలేక గడియారాన్నీ, చీకటినీ తిట్టుకుంటూ విడిపోయారు. ఆ మర్నాడు పిల్లల్ని తీసుకుని ఇంటికి రమ్మని ఆహ్వానించింది మంజరి. "గోకుల్‌కి కూడా ఫోన్ చేసి చెప్తాలే" అంటూ కారెక్కింది.

ఉదయం భామిడి మలివెచ్చని కిరణాలు కిటికీలోంచి చొచ్చుకుని శరీరాన్ని తాకే వరకు తెల్లారినట్టే తెలీలేదు. మంజరిని చూడగానే తల్లి రుక్మిణమ్మ అదోలా అయిపోయింది. నిఖిల్ మౌనంగా వున్నాడు. ఇద్దరూ అలా మౌనంగా ఎందుకున్నారో అర్థం కాలేదు. గడియారం చూస్తే పది గంటలు కావస్తోంది. ఇంతలో నిఖిల్ హడావుడిగా పేపర్ పట్టుకుని వచ్చి.

"అక్కా! హరిణిని గోకుల్ గొంతు పిసికి చంపేశాడట. డాక్టరుగారు ఆమె కడుపులో వున్నది ఇద్దరు ఆడకవలలని అనుమానించడంవల్ల. కానీ ఇప్పుడు రిపోర్టు చూస్తే ఇద్దరూ మగపిల్లలేనట..." ఇక అతడు చెప్పే మాటలేవీ చెవికి సోకడం లేదు మంజరికి. "గొంతు పిసికి చంపేశాడు.." పేపర్లో తాటి కాయలంత అక్షరాలతో వార్త.

"జాలిగా నాకేదో భయంగా వుందే! నాకేదన్నా అయితే గోకుల్ సంయుక్తని సరిగ్గా చూడడని నా భయం" హరిణి మాటలు.

## పైశాచిక భర్తలపై కాళీయ నర్తనం ఎప్పుడు?

మంజరికి కళ్లు తిరుగుతున్నట్టయింది. గోకుల్ గొంతు పిసికి చంపెయ్యాలనిపించింది. పేపర్ తీసి మళ్లీ మళ్లీ చదివింది. "మరో నాలుగయిదు రోజుల్లో ప్రసవిస్తుందనగా, డాక్టరు ఆడపిల్లలేమోనని వెలిబుచ్చిన అనుమానంతో భార్య గొంతు పిసికి చంపిన కర్కోటకుడైన భర్త ఉదంతం చంపేసి ఆత్మహత్యగా పోలీసులను పిలిపించి చెప్పాడట. అయితే ఆమె చావుకి పూర్వం బాగా పెనుగులాడినట్లు అక్కడి దృశ్యాన్ని బట్టి ఊహించిన పోలీసులు, శవాన్ని పోస్టుమార్టమ్ చెయ్యగా తేలింది అది హత్యనీ, కవలలు మగపిల్లలనీను, గోకుల్‌ని అరెస్టు చేసి కస్టడీలోకి తీసుకున్నారనీను".

కారు. బయటికి తీసి నిఖిల్ నెక్కించుకుని హరిణి ఇంటికి వెళ్లింది. ప్రశాంతం గోముఖ వ్యాఘ్రాలను మట్టుబెట్టు! సంయుక్తలాంటి అమాయకులు బలైపోకుండా కాపాడు! నీలో ఆశక్తుంది! లే!!

గా నిద్రపోయేలా ఉంది హరిణి మొహం. శవం దీమ పడి గుండెలవిసిపోయేలా, భూదేవి కంపించిపోయేలా, మహిళలందరూ మూర్ఛపడిపోయేలా ఏడ్చి ఏడ్చి సొమ్మసిల్లిపోయింది మంజరి.

"ఈ కన్నీటి వీడ్కోలు కోసమా తను ఇండియాకొచ్చింది" నెత్తినోరూ కొట్టుకుంది మంజరి.

"కాదు! నువ్వొచ్చింది మామూలు మహిళల్లా ఏడవడానికి కాదు! మహిషాసుర మర్దనిలా విజృంభించు! గోకుల్ లాంటి

మహిళా శక్తిని కూడగట్టుకో! అడుగు ముందుకువెయ్!"

"ఎక్కడివా మాటలు?" అంటూ నిస్తుపోయి అటూ ఇటూ చూసింది మంజరి.

ఎదురుగుండా వున్న ఫోటోలో త్రిశూలంతో, కాలిమువ్వలతో ఎర్రటి తిలకంతో మహిషాసుర మర్దని పోజులో వున్న హరిణి ఫోటోలోంచి వినబడ్డట్టనిపించింది. మంజరి లేచి నుంచుంది!

ఫోటో కేసి చూసింది!

'జయజయహే మధుసూదనకామిని, రమ్యకపర్దని' అంటూ త్రిశూలంతో సాక్షాత్తూ జగన్మోహనాకారి శాంభవిలాగే అనిపించింది. కర్తవ్యం బోధపడ్డట్టు చేతులెత్తి నమస్కరించింది. కారు కేసి చూస్తున్న గోకుల్ వైపు క్రోధించి వుమ్మేసి కారెక్కింది మంజరి.

★ ★ ★

వెండి కొండల మధ్య తారా మండలాన్ని దాటి రివ్వున ఎగిరిపోతూన్నట్టు వెళుతోంది ఇండియన్ ఏర్‌లైన్స్ వారి విమానం.

ముందు సీట్లోని మోనికా, సంయుక్తా మాత్రం ఏవేవో సీరియస్‌గా మాట్లాడేసుకుంటున్నారు.

వెండి వెన్నెల వెలుగు జిలుగుల్లో మహారాజులా వెలిగిపోతున్నాడు శశాంకుడు

"ఇవాళ పౌర్ణమి కదూ! గుర్తుకి తెచ్చుకుని చందామామని చూస్తూండిపోయింది మంజరి కిటికీ అద్దాల్లోంచి. వింత వింత ఆలోచనలతో సతమతమయిపోతూ!

గోకుల్‌కి ఉరిశిక్ష పడుతుంది! అప్పటికిగానీ హరిణికీ, హరిణితో పాటు మరణించిన ఇద్దరు చిన్నారి పాపలకి మనశ్శాంతి లభించదు. ఆడవాళ్లు అబలలుకారు. పెదవి విప్పనంతవరకే, గడప దాటనంతవరకే వాళ్లు అబలలు! విజృంభించారో ఏ శక్తీవారి ముందు ఆగలేదు! అందుకువాటి పురాణ గాథలూ చరిత్రలే అక్కర్లేదు నేడు నడుస్తూన్న చరిత్ర చాలు సాక్ష్యాలకి.

"పురుష పుంగవులు ఇప్పటికైనా ఆమె శక్తి సామర్థ్యాలను గుర్తిస్తేచాలు! ఆమెకి కిరీటం పెట్టి కొలవమని చెప్పడం లేదు. కనీసం తమనీ మనుషులుగా వారి ఇష్టాయిష్టాలని గౌరవిస్తే చాలు! ఈ పోరాటం, ఈ వాదం సమసిపోతుంది. భూతలమే స్వర్గతుల్యమనిపిస్తుంది" ఆవేశంగా భర్తతో చెప్పింది మంజరి.

శ్రీరాం అప్యాయంగా భార్య తల నిమిరుతు అందులో ఎన్నో భావాలు స్ఫురించాయి. విమానం పక్షిలా గాలిలో ఎగిరిపోతూవుంటే, చందమామని చూసి తృప్తిగా నవ్వుకుంది మంజరి.